GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

## మణిపూర్‌లో వరుసగా రెండు భూకంపాలు..



**టీ మీడియా, మార్చ్5 ఇంఫాల్:** మణిపూర్‌లో గంట వ్యవధిలో రెండు భూకంపాలు సంభవించాయి. అలాగే పలు ఈశాన్య రాష్ట్రాల్లో ప్రకంపనలు వచ్చాయి. బుధవారం ఉదయం 11.06 గంటల సమయంలో తొలుత 5.7 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని యైరిపోక్‌కు తూర్పున 44 కిలోమీటర్ల దూరంలో, 110 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు షిల్లాంగ్‌లోని ప్రాంతీయ భూకంప కేంద్రం అధికారులు తెలిపారు. దీని ప్రభావం వల్ల అస్సాం, మేఘాలయాతోపాటు పలు ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయని చెప్పారు. కాగా, గంట తర్వాత మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో 4.1 తీవ్రతతో రెండో భూకంపం సంభవించింది. కామ్‌జోంగ్ జిల్లాలో 66 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. మణిపూర్‌లోని పలు భవనాల్లో పగుళ్లు కనిపించినట్లు చెప్పారు.

సంపుటి : 7 | సంచిక : 247 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 06-03-2025 | పేజీలు : 3

# మాతో పెట్టుకొంటే... ఇట్టే ఉంటుంది..



- కేంద్రానికి తమిళ పార్టీల వార్నింగ్
- అఖిలపక్షం సమావేశానికి 52 పార్టీలు


**టీ మీడియా, ఫిబ్రవరి 5, చెన్నై:** పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన అంశం రాజకీయంగా అగ్గిరాజేస్తోంది. తమిళనాడు వేదికగా మొదలైన రచ్చ.. ఇంకా కొనసాగుతూనే ఉంది.. అక్కడ అధికారంలో ఉన్న డిఎంకె అఖిలపక్షం ఏర్పాటు చేసి కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటానికి సైరన్ మోగించింది. డీఎంకె పిలుపునిచ్చిన అఖిలపక్షానికి డీఎంకే ప్రధాన శత్రువైన ఏడీఎంకే, పార్టీని స్థాపించిన నాటి నుంచి డీఎంకే ని పదేపదే టార్గెట్ చేస్తున్న విజయ్ కు చెందిన టీవీకే పార్టీ కూడా హాజరవడం కీలక పరిణామంగా మారింది. నిన్న హిందీ వ్యతిరేక ఉద్యమం.. నేడు పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన అంశం.. విషయం ఏదైనా సరే ఆ అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని కేంద్రాన్ని టార్గెట్ చేయడంలో తమిళనాడు ఎప్పుడు ముందుంటుంది.. తమిళనాడు సరే ఒక్కసారిగా ఉద్యమ రూపం దాల్చితే అందులో అన్ని రాజకీయ పార్టీల నుంచి ప్రజలు దాకా ఏకతాటిపైకి రావడం అనేది అనేక సందర్భాల్లో చూసిందే.. అది భాష ఉద్యమమైనా జల్లికట్టు పై నిషేధం విధించినా.. సుప్రీంకోర్టు తీర్పులను సైతం విభజించి పార్లమెంటులో ఆర్డినెన్స్ లు తెచ్చుకునేదాకా కలిసి పోరాటాలు చేసిన సందర్భాలు ఎన్నో చూసాం.. తాజాగా మరోసారి అలాంటి ఉద్యమమే జరగబోతోందా.. అంటే అవుననే వినిపిస్తోంది.డీఎంకే నేతృత్వంలో ఏర్పాటు అయిన అఖిలపక్షం సమావేశం సూపర్ సక్సెస్ అయింది.. ఇంతకీ అఖిలపక్షం ఏర్పాటు అవ్వడానికి కారణం ఏంటి ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఏంటనేది ఓసారి చూద్దాం.. వారం రోజుల క్రితం తమిళనాడు క్యాబినెట్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం స్టాలిన్ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా లోక్సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను తగ్గించి ఉత్తరాది రాష్ట్రాల్లో పెంచుకునే కుట్ర జరుగుతోందని.. జరిగితే తమిళనాడు 8 సీట్లు వరకు తగ్గి నిధులు రాజకీయ అవకాశాల రూపంలో తమ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని కేంద్రంపై పోరాటం తప్పదని, ఆ పోరాటం అన్ని పార్టీలు కలిసి చేయాల్సిన అవసరం ఉందని అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు తేదీని ప్రకటించారు.అయితే.. అన్ని పార్టీలు కలిసి వస్తేనే కేంద్రం మెడలు వంచగలమని స్టాలిన్ పిలుపునివ్వడంతో ఇవాళ జరిగిన అఖిలపక్షం సమావేశానికి దాదాపు 52 పార్టీలు హాజరయ్యాయి. తమిళనాడు వందకు పైగా రాజకీయ పార్టీలు ఉండగా అందులో యాక్టివ్ గా ఉన్నవి 60 వరకు రాజకీయ పార్టీలుగా చెప్పొచ్చు. డీఎంకే నేతృత్వంలో నేడు జరిగిన అఖిల పక్షం సమావేశానికి ప్రస్తుతం తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకేకు మద్ద శత్రువైన ప్రధాన ప్రత్యర్థులు ఏడీఎంకే నుంచి కూడా ప్రతినిధులు హాజరయ్యారు.. అలాగే పార్టీని స్థాపించినప్పటి నుంచి నటుడు విజయ్ టీవీకె అధినేత పదేపదే డిఎంకే ని టార్గెట్ చేస్తూనే ఉన్నారు. అలాంటి విజయ్ పార్టీ నుంచి కూడా ప్రతినిధి అఖిలపక్షం సమావేశానికి హాజరయ్యారు. మక్కల్ నీరుమయం అధ్యక్షుడు నటుడు కమలహాసన్ కూడా సమావేశానికి వచ్చారు. సమావేశంలో అన్ని పార్టీల ప్రతినిధులు కేంద్రం తీరును బిజెపి వ్యవహరిస్తున్న విధానాన్ని తప్పుపట్టారు.బిజెపి తమిళనాడుకు అన్యాయం చేస్తోందని.. ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో తమిళనాడుకు మాత్రమే అత్యధిక పార్లమెంటు స్థానాలు ఉన్నాయని.. పునర్విభజనలో 8 నియోజకవర్గాలను కోతపెట్టేందుకు బిజెపి కుట్ర చేస్తోందని స్టాలిన్ పేర్కొన్నారు. అదే జరిగితే 39 స్థానాల నుంచి 31 స్థానాలకు తగ్గిపోతుందన్నారు. కాగా.. ఈ సమావేశానికి బిజెపి, నామ్ తమిళర్ కట్చి దూరంగా ఉన్నాయి..

### అఖిలపక్షం కీలక తీర్మానాలు.

తమిళనాడులోని ఎంపిలు, అఖిలపక్షం లోని పార్టీల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.దక్షిణాదిన ఉన్న అన్ని రాష్ట్రాల్లోన పార్టీలను కలవాలని తీర్మానం జరిగింది.దక్షిణాది రాష్ట్రాల పార్టీలతో కలిసి ఉమ్మడి కార్యాచరణతో కేంద్రంపై పోరాటం చేయాలని నిర్ణయం.అంతే కాకుండా నియోజకవర్గాల పనర్విభజన జరజకూడదని డిమాండ్ చేశారు అఖిలపక్షంలోని ప్రతినిధులు. పునర్విభజన జరగడం లేదని మోడీ తో చెప్పించే లా పోరాడాలని సమావేశంలో తీర్మానం జరిగింది.అఖిలపక్షం నిర్ణయించిన ప్రకారం కమిటీలో సభ్యులు ఎవరెవరు ఉండాలి అన్నది క్లారిటీ వచ్చాక వీలైనంత త్వరగా దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటించి ముఖ్య పార్టీల అధినేతలతో చర్చించాలని నిర్ణయించారు.ఈ ఉద్యమానికి అందరి సహకారం కోరాలని ఒక తమిళనాడుకే కాకుండా దక్షిణాదిన ఉన్న రాష్ట్రాలకు కూడా అన్యాయం జరుగుతుందన్న విషయాన్ని చర్చించి అందరితో కలిసి ఉద్యమించాలని అఖిలపక్షం కీలకంగా నిర్ణయం తీసుకుంది.

## అహంకారానికి ప్యాంటు, షర్టు

- వేస్తే జగన్ లాగే ఉంటుంది
- మంత్రి లోకేశ్



**టీ మీడియా, మార్చ్5 ,అమరావతి :** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై జగన్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా తప్పుపట్టారు. పవన్ కల్యాణ్‌ని విమర్శించే ముందు జగన్ ఈ 2024 సార్వత్రిక ఎన్నికల్లో వారి పార్టీకి వచ్చిన సీట్లు, మెజార్టీలను గుర్తుచేసుకోవాలని హితవు పలికారు. 11 సీట్లకే పరిమితం కావడంపైనా అలాగే సొంత వారే ఆయన్ని నమ్మకపోవడంపైనా జగన్ ఆత్మవిమర్శ చేసుకోవాలని లోకేశ్ అన్నారు. అలానే జగన్?కు చట్టాలు ఉల్లఘించటం అలవాటు కాబట్టి తాము కూడా చట్టం ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని అంటున్నారని లోకేశ్ విమర్శించారు.ఎమ్మెల్యేగా గెలవకుండా సభకు వస్తా అన్నట్లుగా జగన్ వితండవాదం ఉందని మంత్రి మండిపడ్డారు. నిన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి మెజారిటీకి భయపడి హడావుడిగా బెంగుళూరు నుంచి వచ్చి ఓ ప్రెస్?మీట్ పెట్టి మళ్లీ బెంగుళూరు తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యాడని ఎద్దేవా చేశారు. జగన్ 40 లక్షల ఉద్యోగాలు ఎవరికి కల్పించారు, ఎక్కడ కల్పించారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. జగన్ చేసిన విధ్వంసం వల్ల పడిపోయిన రాష్ట్ర ఆదాయాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. సజ్జల స్క్రిప్ట్ పంపిస్తుంటే మండలిలో అది చదవటం తప్ప బొత్స చేతుల్లో ఏముందని నిలదీశారు. 3 రాజధానులుపై జగన్ స్టాండ్ ఏంటో పాపం బొత్స ఏం చెప్పగలరని ఆక్షేపించారు.

### సొంత తల్లి, చెల్లీ నమ్మట్లేదు

అహంకారానికి ఫ్యాంటు, షర్టు వేస్తే అది జగన్ అని మంత్రి లోకేశ్ విమర్శించారు. జగన్ ఫ్రస్టేషన్?లో ఉన్నాడని అర్థమవుతోందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు, అధికారం కోల్పోయాక కూడా ప్రజలకు దూరంగా బతుకుతున్నాడని ధ్వజమెత్తారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల సేల్స్ తగ్గాయట అని ఎద్దేవా చేసారు. సొంత తల్లి, చెల్లీ తనని నమ్మట్లేదని ఇంకా ఎందుకు గ్రహించలేకపోతున్నారని అన్నారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుని కించపరిచేలా మాట్లాడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాణం చేయగలరా 5ఏళ్లు ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని జగన్?కు దానిపై మాట్లాడే హక్కు ఎక్కడిదని మంత్రి నిలదీశారు. ఎందుకు 11సీట్లు వచ్చాయో ఇప్పుడైనా ఆత్మపరిశీలన చేసుకుంటే మంచిదని హితవు పలికారు. మద్యంలో అవినీతి చేయలేదని జగన్ తన బిడ్డలపై ప్రమాణం చేయగలరా అని లోకేశ్ సవాల్ చేసారు. సూపర్ 6లో మెజార్టీ హామీలు 9 నెలల్లోనే అమలు చేశామని స్పష్టం చేసారు. మిగిలినవి ఓ క్రమపద్ధతిలో అమలు చేస్తూ వస్తున్నామని తెలిపారు. దశల వారీగా అన్ని హామీలు అమలు చేసి తీరుతామని వెల్లడించారు. మద్యం నిషేధం, సీపీఎస్ రద్దు వంటి హామీలు విస్మరించింది జగనే అని మంత్రి లోకేశ్ మండిపడ్డారు.

## బడ్జెట్ సమావేశాలకు గులాబీ బాస్ ..?

### -కేసీఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి



**టీ మీడియా, మార్చి 5, హైదారాబాద్:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చాలా కాలం తర్వాత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరవుతున్నారు. ఈనెల 9 నుంచి జరిగే తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారు బీఆర్ఎస్ అధినేత. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం నుంచే పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఏడాదిన్నర కాలంగా మూడుసార్లు మాత్రమే తెలంగాణ భవన్‌లో సమావేశాలు నిర్వహించారు. రెండు వారాల క్రితం జరిగిన సమావేశంలోప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రకటించారు కేసీఆర్. పార్టీ ఆవిర్భావించి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు బీఆర్ఎస్ అధినేత.స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చిన కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఇదే సమయంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతుండటంతో సభకు హాజరుకావాలని డిసైడ్ అయినట్టు తెలుస్తుంది. కాళేశ్వరం, అప్పుల విషయంలో ప్రభుత్వ తీరును సభ సాక్షిగా కేసీఆర్ ఎండగడతారంటున్నారు బీఆర్ఎస్ నేతలు. గత బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు మాత్రమే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ తర్వాత మీడియా పాయింట్ వద్ద మాట్లాడి వెళ్లిపోయారు. ఒకరోజు అసెంబ్లీకి వచ్చి మొహం చాటేసారని అధికార పార్టీ ఆరోపించింది.ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ నేతలు నోరు తెరిస్తే .. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి కేసీఆర్ అంటూ సవాల్ చేయడం.. మరోవైపు బీఆర్ఎస్ అధినేత సభకు రావడం లేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడం.. అనర్హత హెచ్చరికలు కూడా కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లేందుకు కారణాలుగా చెబుతున్నారు బీఆర్ఎస్ నేతలు. కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకావడంపై బీఆర్ఎస్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేసీఆర్ అసెంబ్లీకి హాజరైతే ఆయన స్థాయిని కూడా పట్టించుకోకుండా అధికారపార్టీ అవహేళన చేస్తుందని బీఆర్ఎస్‌లోని ఓవర్గం అనుమానిస్తుంది అందుకే అసెంబ్లీకి దూరంగా ఉంటే మంచిదని చెబుతుంది. మరోవర్గం మాత్రం కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లి అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టాల్సిందేనంటున్నారు. ఒకవేళ అధికార పార్టీ మైక్ కట్ చేసినా.. అవమానించినా ప్రజల్లో ఆ పార్టే పలచనైపోతుందని చెబుతున్నారు. బీఆర్ఎస్ నేతల వాదనలు ఎలా ఉన్నా ఈ బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవడం పక్కా.. అధికార పార్టీ తప్పులను తూర్పార పట్టడం డబుల్ పక్కా అంటున్నారు ఆయన సన్నిహితులు. అయితే చాలా రోజుల తర్వాత అసెంబ్లీకి వెళ్తున్న కేసీఆర్ ఏం మాట్లాడుతారన్నది ఆసక్తికరంగా మారింది.


## మరోసారి సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ ప్రయాణం

### -ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు



**టీ మీడియా, మార్చ్5 ,హైదరాబాద్ బ్యూరో:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజులు పాటు అక్కడే ఉండే అవకాశం ఉందని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై కొనసాగుతున్న కసరత్తులో భాగంగా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.ఎమ్మెల్సీ అభ్యర్థులపై నిర్ణయం : ఇప్పటికే రేవంత్ రెడ్డి వద్ద సమావేశమైన కోర్ కమిటీ అభ్యర్థుల ఎంపిక కోసం అనుసరించాల్సిన విధి విధానాలపై దాదాపు గంట పాటు చర్చ కొనసాగింది. మరొకసారి సమావేశమై విధివిధానాలతో పాటు ఎమ్మెల్సీ పదవులను ఆశిస్తున్న నాయకుల జాబితాపై కూడా పరిశీలించనున్నారు. విధి విధానాలకు లోబడి ఉన్న ఆశావహుల జాబితాను సిద్ధం చేయనున్నారు. ఆ తర్వాత ఆయా నాయకులు పార్టీ చేసిన సేవలు ఎంత కాలం నుంచి పార్టీలో ఉన్నారు. తదితర అంశాలను పరిశీలిస్తారు. అర్హులైన వారిని సామాజిక వర్గాల వారీగా సమతుల్యత పాటించే విధంగా జాబితాను సిద్ధం చేసి ఏఐసీసీకి నివేదిస్తారు.ముఖ్యమంత్రితో కూడిన కోర్ కమిటీ నివేదించిన జాబితాను ఏఐసీసీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటుంది. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలలో నాలుగు కాంగ్రెస్ పార్టీకి దక్కనున్నాయి. ఆ నాలుగింటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలబెడుతుందా లేదా అందులో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి ఇస్తుందా అన్నది ఏఐసీసీ పెద్దలు తేల్చాల్సి ఉంది. వీటన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 7, 8 తేదీల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎంపిక తుది రూపానికి వచ్చే అవకాశం ఉందని పీసీసీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఈ నెల 7,8 తేదీలలో ముఖ్యమంత్రి దిల్లీలోనే ఉంటుండడంతో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా దిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కోర్ కమిటీ అందుబాటులో ఉండడం వల్ల ఏఐసీసీతో చర్చించి అభ్యర్థులు ఎంపికపై తుది నిర్ణయానికి వచ్చేందుకు అవకాశం ఉంటుందని పీసీసీ వర్గాలు భావిస్తున్నాయి.

## కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ





**టీ మీడియా, మార్చ్5 ఢిల్లీ :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఆయనకు టీడీపీ ఎంపీలు స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లను కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఆయనకు టీడీపీ ఎంపీలు స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లను కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు.రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలు, అమరావతి, పోలవరం తదితర అంశాలపై కేంద్రమంత్రులతో మాట్లాడారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు సీఎం రమేశ్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలు, అమరావతి, పోలవరం తదితర అంశాలపై కేంద్రమంత్రులతో మాట్లాడారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు సీఎం రమేశ్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నారుకేంద్ర మంత్రులను కలిసి సమయంలో వారిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు కూడా అందజేశారు. అయితే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రావాల్సిన నిధులు వచ్చేలా చూస్తామని కూడా కేంద్ర మంత్రులు హామీ ఇచ్చినట్లు సమాచారం. కేంద్ర మంత్రులను కలిసి సమయంలో వారిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు కూడా అందజేశారు. అయితే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రావాల్సిన నిధులు వచ్చేలా చూస్తామని కూడా కేంద్ర మంత్రులు హామీ ఇచ్చినట్లు సమాచారం. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులను కలిసిన టీడీపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు సీఎం రమేశ్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా రాష్ట్ర అభివృద్ధి సహకరించాలని అమిత్ షాను ప్రత్యేకంగా కోరినట్లు తెలుస్తోంది.చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులను కలిసిన టీడీపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు సీఎం రమేశ్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా రాష్ట్ర అభివృద్ధి సహకరించాలని అమిత్ షాను ప్రత్యేకంగా కోరినట్లు తెలుస్తోంది.ఢిల్లీ పర్యటన నేపథ్యంలో ముఖ్యంగా ఏపీకి రావాల్సిన నిధులు, పలు ప్రాజెక్టుల గురించి కేంద్ర మంత్రులతో చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ రోజు(బుధవారం) గన్నవరం నుంచి బయలుదేరి 1.30 గంటలకు చంద్రబాబు ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీ పర్యటన నేపథ్యంలో ముఖ్యంగా ఏపీకి రావాల్సిన నిధులు, పలు ప్రాజెక్టుల గురించి కేంద్ర మంత్రులతో చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ రోజు(బుధవారం) గన్నవరం నుంచి బయలుదేరి 1.30 గంటలకు చంద్రబాబు ఢిల్లీకి చేరుకున్నారు.

## అమెరికాలో కాల్పులు


### - తెలంగాణ విద్యార్థి మృతి



**టీ మీడియా, మార్చి 5, రంగారెడ్డి :** రాష్ట్రంలోని షాద్‌నగర్‌కు చెందిన విద్యార్థి అమెరికాలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. రంగారెడ్డి జిల్లా కేశంపేట గ్రామానికి చెందిన గంప ప్రవీణ్ (27) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.2023 ఆగస్టులో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడని అక్కడ ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడని కుటుంబ సభ్యులు వెల్లడించారు. చదువుకుంటూ పార్ట్ టైం జాబ్ చేస్తున్నారని తెలిపారు. గత డిసెంబర్‌లో స్వగ్రామానికి వచ్చిన ప్రవీణ్ జనవరిలో తిరిగి అమెరికాకు వెళ్లినట్లు చెప్పారు. ఈ ఆగస్టుతో చదువు పూర్తవుతుందని ప్రవీణ్ చెప్పినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. అమెరికాలో ప్రవీణ్ నివాసం ఉండే ఇంటికి దగ్గర్లోని బీచ్ వద్ద గన్?తో కాల్చడంతో మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతికి సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## రాహుల్ గాంధీకి రూ.200 ఫైన్

### -హాజరుకాకపోవడంపై కోర్టు సీరియస్



**టీ మీడియా, ఫిబ్రవరి 5, లక్నో:** లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీకి మళ్లీ కోర్టు చిక్కులు ఎదురయ్యాయి. స్వాంతం త్ర్య సమరయోధుడు వీర్‌సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో రాహుల్ హాజరుకాకపోవడంపై లక్నో కోర్టు సీరియస్ అయ్యింది. ఆయనకు రూ.200 జరిమానా విధించారు న్యాయమూర్తి. ఏప్రిల్ 14వ తేదీన రాహుల్‌గాంధీ కచ్చితంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. వీరసావర్కర్ పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న కేసులో రాహుల్ గాంధీకి ఇప్పటికే పలు మార్లు లక్నో కోర్టు సమన్లు పంపింది. కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించింది.2002 మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సావర్కార్‌పై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదయ్యింది. బ్రిటీష్ వాళ్లకు సావర్కర్ పనిమనిషి అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు రాహుల్‌గాంధీ. ఆయన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. చరిత్రను రాహుల్ గాంధీ వక్రీకరించారని, సావర్కర్ వంటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుని అగౌరవపరిచారని విమర్శలు వెల్లువెత్తాయి. రాహుల్ వ్యాఖ్యలు కాంగ్రెస్, బీజేపీ మద్దతుదారుల మధ్య తీవ్ర చర్చకు దారితీసింది.నృపేంద్ర పాండే అనే లాయర్ ఇచ్చిన ఫిర్యాదుపై లక్నోలో కేసు నమోదయ్యింది. సీఆర్‌పీసీ సెక్షన్ 156(3) కింద పాండే దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరపాలని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో తాజాగా కేసును విచారించిన కోర్టు రాహుల్ గాంధీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏప్రిల్ 14వ తేదీన రాహుల్ కోర్టుకు హాజరుకాకపోతే తీవ్ర చర్యలు తప్పవని న్యాయస్థానం హెచ్చరించింది.

# ప్రారంభం కానీ వేరుశనగ కొనుగోళ్లు

## - మూడు రోజులుగా రైతుల పడిగాపులు



**టీ మీడియా, మార్చ్5 ,అచ్చంపేట:**తెలంగాణ ప్రభుత్వం రైతులకు పండించిన పంటకు మద్దతు ధర కల్పించే దిశగా మార్కుఫేడ్ సహకారంతో ఉప్పునుంతల వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం కొనుగోలు సెంటర్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రారంభించిన నాటి నుంచి బుధవారం వరకు గన్ని బ్యాగులు లేవని కొనుగోలు ప్రారంభించలేదు. దీంతో పంటను తీసుకువచ్చిన రైతులు తమ ట్రాక్టర్ల ద్వారా మూడు రోజులుగా కొనుగోలు కేంద్రం వద్ద పడిగాపులు కాసే పరిస్థితి దాపురించింది. సహకార సంఘం అధికారులను వివరణ కోరగా కేంద్ర ప్రభుత్వం నుండి గన్ని బ్యాగులు రావాల్సి ఉందని అందుకే కొనుగోలు ఆలస్యం అయిందని సూచిస్తున్నారు. అయితే మరోవైపు గోదాం వద్ద గన్ని బ్యాగులు లేవని తెలిసి కూడా కొనుగోలు కేంద్రం ఎందుకు ప్రారంభించారని రైతుల నుండి వ్యతిరేక ప్రశ్నలు మొదలయ్యాయి. దీంతో బ్యాంకు సిబ్బంది చేసేదేమీ లేక మొండివైఖరి ప్రదర్శిస్తూ రేపు మాపు అంటూ మూడు రోజులు కాలయాపన చేశారని సంబంధించిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నాలుగున్నర కోట్ల మిగులు బడ్జెట్లో ముందంజలో ఉన్న ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు మద్దతు ధరతో వేరుశనగ కొనుగోళ్ల విషయంలో వెనుకంజలో ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. కేవలం పంట పండించిన రైతుల వద్దనే వేరుశనగ కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధరతో లాభాలు చేకూర్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి ఏలాంటి అవకతవకలకు తావు లేకుండా సజావుగా కొనుగోలు చేపట్టే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మొదటి రోజే కమిషన్ ఏజెంట్లు అత్యుత్సాహం ప్రదర్శించి రైతుల దృష్టిలో కొనుగోలు సెంటర్ ను బద్నాం చేశారని మరికొందరు చర్చించుకున్నారు. ఏది ఏమైనా రైతులకు అన్యాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా సహకార సంఘం సిబ్బంది చురుగ్గా పనిచేయాలని పలువురు సూచించారు.

**గురువారం నుండి కొనుగోలు ప్రారంభిస్తాం: ( పిఎసీసీఎస్, సీఈవో రవీందర్రావు)**

మూడు రోజులుగా గన్ని బ్యాగులు లేక కొనుగోలు ఆగిన విషయం వాస్తవమే బుధవారం మధ్యాహ్నం గన్ని బ్యాగులు వచ్చిన హమాలి సమస్యతో కొనుగోళ్లు ప్రారంభించలేకపోయాం గురువారం కొనుగోలు ప్రారంభిస్తాం. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రైతుల వద్ద మాత్రమే కొనుగోలు చేస్తాం.

# అతడినే పెళ్లన్న కూతురు..

## -పరువు పోతుందని కడతేర్చాడు.



**టీ మీడియా, మార్చి 5, అనంతపురం :**జిల్లా గుంతకల్లులో పరువు హత్య సంచలనం సృష్టించింది. ప్రేమించిన యువకుడిని పెళ్లి చేసుకుంటానన్న కూతురిని తండ్రి కడతేర్చాడు.. వేరే కులం యువకుడిని పెళ్లి చేసుకుంటాననడంతో కన్నతండ్రి హత్య చేసి.. పెట్రోల్ పోసి తగులబెట్టాడు.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన సంచలనంగా మారింది.. అనంతపురం జిల్లా గుంతకల్ తిలక్ నగర్ లో నివాసముంటున్న తుపాకుల రామాంజనేయులుకు నలుగురు కుమార్తెలు చిన్న కుమార్తె అయిన భారతి (19) అదే గుంతకల్ కు చెందిన మరో యువకుడితో ప్రేమలో పడింది. కాకపోతే ఇద్దరి కులాలు వేరు అయినా ప్రేమించిన వాడిని పెళ్లి చేసుకుంటానని మొండి పట్టు పట్టడంతో గత కొద్ది రోజులుగా కూతురు భారతి తండ్రి రామాంజనేయులు మధ్య గొడవ జరుగుతుంది.ప్రేమ వ్యవహారం బయటపడటంతో సంక్రాంతి పండుగకు ఇంటికి వచ్చిన కుమార్తెను కాలేజీకి పంపించకుండా ఇంట్లోనే ఉంచాడు రామాంజనేయులు.. చిన్న కూతురు భారతి కంటే పెద్ద కూతుళ్లకు ఇంకా పెళ్లి కాకపోవడంతో కులాంతర వివాహానికి ఒప్పుకుంటే మిగిలిన కుమార్తెలకు ఇబ్బంది కలుగుతుందని గత కొద్ది రోజులుగా తండ్రి కూతుళ్ళ మధ్య వాగ్వాదం నడుస్తోంది. అయినా ప్రేమించిన అబ్బాయినే పెళ్లి చేసుకుంటానని చిన్న కుమార్తె భారతి స్పష్టంచేసింది.. దీంతో ఈ నెల ఒకటవ తేదీన గుంతకల్ పట్టణానికి దూరంగా ఉన్న తిక్క స్వామి దర్గా దగ్గరలోని కొండగుట్టలోకి తండ్రి రామాంజనేయులు కుమార్తె భారతిని తీసుకెళ్లాడు.పెద్దల మాట కాదని ప్రేమించిన వాడినే పెళ్లి చేసుకుంటానని అనడంతో.. తండ్రి రామాంజనేయులు ఆగ్రహం కట్టలు తెంచుకుంది. కూతురు అన్న కనికరం కూడా లేకుండా%ా% ఆగ్రహంతో తండ్రి రామాంజనేయులు కూతురు భారతిని. ఆమె చున్నీతో భారతి మెడకు బిగించి హత్య చేశాడు. అనంతరం డెడ్ బాడీని తన బైక్ లో ఉన్న పెట్రోల్ తీసి తగలబెట్టాడు. సగం కాలిన శవాన్ని అక్కడే వదిలేసి ఇంటికి వచ్చిన రామాంజనేయులును.. కుమార్తె భారతి ఎక్కడ అంటూ భార్య నిలదీసింది. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.కూతురిని హత్య చేసిన రామాంజనేయులు పోలీసులు ఎదుట లొంగిపోయాడు. మొదట శవాన్ని హంద్రీనీవా కాలువలో వేశానని చెప్పగా రెండు మూడు రోజులుగా కాలువ అంత గాలించిన డెడ్ బాడీ దొరకపోవడంతో పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో అసలు విషయాన్ని చెప్పాడు.. అనంతరం గుట్టల్లో ఉన్న సగం కాలిన భారతి డెడ్ బాడీని పోలీసులు గుర్తించారు.అనంతరం సంఘటన స్థలంలోనే భారతీ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ప్రస్తుతం తండ్రి రామాంజనేయులు పోలీసుల అదుపులో ఉన్నాడు. కేవలం ప్రేమించిన వాడిని పెళ్లి చేసుకుంటాననడంతోనే%ా% తండ్రి రామాంజనేయులు పరువు హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.



## మృతదేహాలకు నివాళులర్పించిన ద్యారపోగు వెంకటేష్

**టీ మీడియా, మార్చి 5, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా ,వనపర్తి పట్టణం హరిజనవాడ 21వ వార్డు కు చెందిన మైపాల్ బుధవారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న 21వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ వనపర్తి జిల్లా ఎస్సీ విజిలెన్స్ మెంబర్ గంధం నాగరాజు ,గంధం సత్యం, గంధం రవి , ఈరపోగు అంజి ద్యారపోగు స్వామి అందరూ కలిసి మరణించిన ఆటో డ్రైవర్ మైపాల్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.అనంతరం నందిమల్ల సురేందర్ రాగి బుచ్చన్న కలిసి బి శాంతమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

## ఇంటర్ పరీక్షలు ప్రారంభం.

## -9.05 గంటలకు వచ్చినా అనుమతి!



**టీ మీడియా, మార్చి 5, హైదారాబాద్:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రశాతంగా మొదలయ్యాయి. బుధవారం ఉదయంఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు రెండో భాష పేపర్ 1కు పరీక్ష జరిగింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం మూడు గంటల వరకు పరీక్ష జరగగా.. విద్యార్థులను గంట ముందు నుంచే అంటే ఉదయం 8 గంటల నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. ఇక పరీక్ష మొదలయ్యాక 9.05 నిమిషాలకు వచ్చిన విద్యార్థులను కూడా పరీక్షకు అనుమతించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. తొలిరోజు పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులకు వాచ్‌లు, సెల్‌ఫోన్లు, క్యాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను లోనికి అనుమతించలేదు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు నేటి నుంచి మార్చి 19వ తేదీ వరకు జరగనున్న సంగతి తెలిసిందే.అలాగే మార్చి 6 నుంచి అంటే రేపట్నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. వీరికి మార్చి 20వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరవుతున్నారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో 29,992 మంది ఇన్విజిలెటర్లు, 72 మంది ఫ్లయింగ్‌స్కాడ్, 124 సిట్టింగ్ స్కాడ్‌లతోపాటు, అబ్జర్వర్లు కూడా ఇంటర్ పరీక్షల విధుల్లో పాల్గొంటున్నారు. ఇక పరీక్షకేంద్రాల వద్ద 100 మీటర్ల దూరంలో బీఎన్ఎస్ 163 (144 సెక్షన్) అమల్లో పెడుతున్నారు. ఇది మార్చి 20వ తేదీ వరకు కొనసాగుతుంది. సీసీ కెమెరాల నీడలో పోలీసు బందోబస్తు మధ్య పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. ఎక్కడా ఎలాంటి అవాంచిత సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి నిఘా పెట్టినట్లు అధికారులు తెలిపారు.



## విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారు

## - ఆశీర్వదించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 5, వనపర్తి బ్యూరో :** సి.వి.రామన్ ట్యాలెంట్ స్కూల్ ఆధ్వర్యములో అలరించిన వైద్య విజ్ఞాన ప్రదర్శన ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి .సి. విరామన్ టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్.మురళీధర్ ఆధ్వర్యములో నిర్వహించిన వైద్య విజ్ఞాన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి వైద్య విజ్ఞాన ప్రదర్శన ప్రారంభించి విద్యార్థులు ప్రదర్శనలు తిలకించారు. తెలంగాణ సంస్కృతులను,వృత్తి నైపుణ్యాలను,ఆధునిక కాలంలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న పలు అంశాలను విద్యార్థులు కన్నులకు కట్టినట్లు రూపొందించారు. విద్యార్థులసృజనాత్మకతనుచూసిమాజీమంత్రిమురిసిపోయారు.శ్రద్ధగా ప్రదర్శన చూసి వివిధ విభాగాలలో విద్యార్థులు రూపొందించిన అంశాలును చూసి వారిని అభినందించారు.విద్యార్థులను ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారు అని కొనియాడారు.ఇంత గొప్పగా వైద్య విజ్ఞాన ప్రదర్శన నిర్వహించిన స్కూల్ యాజమాన్యాన్ని,అధ్యాపక బృందాన్ని అభినందించారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్,ప్రేమ్ నాథ్ రెడ్డి,కంచ.రవి,శివ లక్ష్మణ్ , స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మురళీధర్, డాక్టర్ శారద, డాక్టర్.హరికృష్ణ, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్.సిద్ధార్థ, డాక్టర్.మౌనిక,సత్తార్ ,నవీన్ కుమార్,షబానా, జనజ్వాల.రాధాకృష్ణ,గంధం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖకి సోనియా గాంధీ ప్రశంసలు..



**టీ మీడియా, మార్చ్5 హైదరాబాద్:** తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రశంసించారు. దక్షిణ కాశీగా పేరొందిన తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఆలయంలో 42 ఏళ్ల తర్వాత ప్రత్యేక చొరవతో సురేఖ మహా కుంభాభిషేకం నిర్వహించడమే ఇందుకు కారణం. కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీమంటూ మంత్రికి సోనియా లేఖ రాశారు. ఈ సందర్భంగా తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు కొండా సురేఖకు లేఖ ద్వారా సోనియా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి స్థల విశిష్టతను, ప్రాశస్త్యాన్ని తెలియజేసినందుకు మంత్రిని అభినందించారు. కాగా, 1982లో తొలిసారి కాళేశ్వర, ముక్తీశ్వర ఆలయ జీర్ణోద్ధరణ జరిగిన సమయంలో ఇక్కడ మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ 42 ఏళ్ల తర్వాత ఫిబ్రవరి 7 నుంచి 10వ తేదీ వరకు మహా కుంభాభిషేకం వేడుకలను నిర్వహించారు.

# రాజిరెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు

## -తెలియజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**టీ మీడియా, మార్చ్ 5, మేడ్చల్:**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చెందిన డివిజన్-1 అధ్యక్షులు రాజి రెడ్డి పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగ రావు, గంజి ప్రభాకర్ రావు, రాజ్ సురా, ఎ. నవీన్ కుమార్, కృష్ణ చైతన్య, బొగ్గ రెడ్డి, ఎస్ . ఎల్ .వి నరేష్, జైపాల్ రెడ్డి, గంజి కోటేశ్వర్ రావు , వెంకటేశ్వమ్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పద్మ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఆత్మహత్యాయత్నం చేయలేదు

## - సింగర్ కల్పన



**టీ మీడియా, మార్చ్5 ,హైదరాబాద్ :** తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడలేదని, తన కుమార్తె విషయంలో చోటుచేసుకున్న మనస్పర్థల వల్ల నిద్ర పట్టక అధిక మొత్తంలో నిద్ర మాత్రలు వేసుకోవడం వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లినట్టు కల్పన తెలిపారు. ఈ విషయానికి సంబంధించి కేపీహెచ్‌బీ పోలీసులు ప్రెస్‌నోట్ విడుదల చేశారు.కల్పన గత 5 సంవత్సరాల నుంచి భర్తతో కలిసి హైదరాబాద్‌లోని విల్లాలో నివాసం ఉంటున్నారు. తమ కుమార్తె దయ ప్రసాద్‌కి, కల్పనకు మధ్య చదువు విషయంలో ఇటీవల మనస్పర్థలు వచ్చాయి. అనంతరం ఆమె హైదరాబాద్‌కు చేరుకున్నారు. అదే సమయంలో కల్పన భర్త ప్రసాద్.. ఆమెకు పలుమార్లు ఫోన్ చేయగా స్పందన లేదు. దీంతో, ప్రసాద్ కాలనీ వెల్ఫేర్ సభ్యులకు ఫోన్ చేసి చెప్పగా, వారు 100కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. కేపీహెచ్‌బీ పోలీసులు, కాలనీ వెల్ఫేర్ మెంబర్స్ ఇంటి తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో వెనుక వైపు ఉన్న కిచెన్ డోర్ నుంచి లోపలికి ప్రవేశించి, బెడ్ రూమ్‌లో అపస్మారక స్థితిలో ఉన్న కల్పనను సమీపంలోని ఆస్పత్రికి తరలించాం " అని పోలీసులు వెల్లడించారు.తాను ఆత్మహత్యాయత్నం చేయలేదని, ఈ ఘటనలో ఎవరి ప్రమేయం లేదని కల్పన చెప్పినట్టు పోలీసులు పేర్కొన్నారు. తనకు, తన కుమార్తెకు జరిగిన విషయంలో నిద్ర పట్టక అధిక మొత్తంలో నిద్ర మాత్రలు వేసుకోవడం వల్ల ఇలా జరిగిందని ఆమె వెల్లడించినట్టు తెలిపారు.



# కాల్వ పనులు అడ్డుకున్న తాడూరు భూ నిర్వాసితులు..

## - నష్టపరిహారం చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తం

**టీ మీడియా, మార్చ్5, ఉప్పునుంతల:**నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని తాడూర్ గ్రామ శివారులో చేపడుతున్న డీ1( డిస్ట్రిబ్యూటరీ కెనాల్) కేఎల్ఐ కాల్వ కు భూములు కోల్పోయిన 50 మంది రైతులకు చెందిన 60 ఎకరాల భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండానే ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా పనులు చేసుకుంటూ పోతున్నారని రైతులు బుధవారం పనులు జరుగుతున్న ప్రదేశం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి పనులు నిలిపివేశారు. మా పొలాల్లో పనులు పూర్తి కావస్తున్న పరిహారం డబ్బులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేఎల్ఐ అధికారులు డబ్బులు చెల్లించాకే పనులు పూర్తి చేయాలని రైతుల డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాధిత రైతులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ న్యాయవాది మృతి



**టీ మీడియా, మార్చ్5 ,వేములవాడ:**వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లికి చెందిన చర్ల ఆనంద్ కుమార్ గత 20 రోజుల క్రితం హనుమక్క పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. చర్ల ఆనంద్ కుమార్ వేములవాడ న్యాయస్థానంలో న్యాయవాదిగా అనేకమైనటువంటి కేసులను వాదించి, ఎంతోమందికి న్యాయం చేసిన వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపు వుంది. ఆనంద్ కుమార్ మృతి పట్ల న్యాయవాదులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పట్టణ పుర ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



## జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు

**టీ మీడియా, మార్చి 5, మంగళగిరి:**ఏపీలోని ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక స్థానానికి అభ్యర్థి ఖరారయ్యారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా తన సోదరుడు నాగబాబు పేరును జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంపిక చేశారు. ప్రస్తుతం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగబాబుకు దక్కే పదవిపై కొంతకాలంగా అనేక రకాలు ఊహాగానాలు వినిపించాయి. అయితే తాజాగా నాగబాబును మండలికి పంపాలని పవన్ నిర్ణయించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయాలని నాగబాబుకు పార్టీ సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇటీవల సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. దాదాపు గంటపాటు సాగిన ఈ భేటీలోనే నాగబాబు అభ్యర్థిత్వంపై నిర్ణయం జరిగినట్టు సమాచారం. నాగబాబును కేబినెట్‌లోకి తీసుకుంటామని గతంలో సీఎం చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో.. ఆయన ఎమ్మెల్సీగా ఎంపిక కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఎమ్మెల్సీగా నాగబాబు పేరు ఖరారు కావడంతో.. మిగతా నాలుగు స్థానాలకు అభ్యర్థులు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ నాలుగు స్థానాలు టీడీపీకే దక్కుతాయా ? లేక బీజేపీకి ఒక స్థానం కేటాయిస్తారా ? అన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు టీడీపీ నుంచి ఎమ్మెల్సీ స్థానాల కోసం అనేక మంది నేతలు పోటీ పడుతున్నారు. ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే టికెట్ దక్కని నేతలతో పాటు పలువురు ముఖ్యనాయకులకు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని టీడీపీ నాయకత్వం హామీ ఇచ్చింది. దీంతో వారిలో చాలామంది ఇప్పటికే చంద్రబాబు, లోకేష్‌ను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇదిలా ఉంటే ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు.. ఎమ్మెల్సీ అభ్యర్థుల అంశంపై కూడా బీజేపీ నాయకత్వంతో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. జనసేన తరహాలోనే బీజేపీకి కూడా ఒక స్థానం కేటాయిస్తారా ? లేక నాలుగు స్థానాలు టీడీపీకే దక్కుతాయా ? అన్న అంశంపై చంద్రబాబు ఢిల్లీ టూర్ తరువాత స్పష్టత వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఆయన తిరిగి వచ్చిన తర్వాత కేబినెట్ సమావేశం అనంతరం ఎమ్మెల్సీలు ఎవరనేది ప్రకటించనున్నట్లు సమాచారం. త్వరలోనే జరగబోయే కేబినెట్ సమావేశం అనంతరం ఎమ్మెల్సీలు ఎవరనేది ప్రకటిస్తారని తెలుస్తోంది.



## డంపింగ్ యార్డ్ స్థలాన్ని మార్చాలి

**టీ మీడియా, ఫిబ్రవరి 5, ఆత్మకూర్:** ఆత్మకూరు మునిసిపాలిటీ ఐదవ వార్డు ఇందిరా నగర్ కాలనీవాసులకు కొంతకాలంగా ఇందిరా కాలనీకి సమీపంలో డంపింగ్ యార్డ్ ఆత్మకురు కు సంబంధించినటువంటి చెత్తను మొత్తం పోగు చేసేది అక్కడే. ఈ క్రమంలోనే రోజు సాయంత్రం ఆ చెత్తను అంటిచడం జరుగుతుంది. అంటించిన చెత్త వలన విషవాయువులు విడుదల అవుతున్నావని డంపింగ్ యార్డ్ కు దగ్గరగా ఉన్నటువంటి ఇందిరానగర్ కాలనీ వాసులకు ఆ విషవాయువులు చేరి తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు, ముఖ్యంగా మరి వృద్ధులకు, చిన్న పిల్లలకు చాలా అస్వస్థత ఏర్పడుతున్నది. కాబట్టి డంపింగ్ యార్డ్ కాలనీకి దూరంగా ఏర్పాటు చేయాలని ఇందిరానగర్ కాలనీవాసుల యొక్క ప్రాణాలను రక్షించగలరని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన ఇందిరా కాలనీవాసులు



## స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, మార్చ్5 ,దేవరకద్ర:**దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు జిఎంఆర్ సేవా సమితి ద్వారా ప్రత్యేకంగా తయారు చేయించిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి అనంతరం కాలినడకన పాఠశాలకు వచ్చే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను ప్రక్షాలించి, టీచర్ల పోస్టులు భర్తీ చేయడంతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించాలని లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టిందని, ఐటిఐ లను ఏటీసీలుగా పునరుద్ధరించిందని, ప్రాథమిక విద్య నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తూ ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.



## మల్లన్న వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి సీతక్క

**టీ మీడియా, మార్చ్5 ,హైదరాబాద్:** తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై స్పందించిన జానారెడ్డి కొంతమంది బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై మంత్రి సీతక్క విమర్శలు గుప్పించారు. ఈరోజు తీన్మార్ మల్లన్న మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఆయన వ్యాఖ్యలకు సీతక్క కౌంటర్ ఇచ్చారు. కులగణనపై అభ్యంతరాలు ఉండి ఉంటే శాసనమండలిలో మాట్లాడవచ్చని సూచించారు. బీఆర్ఎస్ చేయలేనిది తమ ప్రభుత్వం చేసినందుకు అభినందించాల్సింది పోయి విమర్శించడం సరికాదని ఆమె అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమతో అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని తెలిపారు.కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి మాట్లాడుతూ గాలి మాటలు మాట్లాడితే కుదరదని చెప్పారు. తప్పు చేసిన వాడిని కూడా క్షమించే గుణం తనదని తనను తిట్టినా పట్టించుకోనని అన్నారు. ప్రత్యక్ష రాజకీయాలకు తాను దూరంగా ఉన్నానని పాలన చేసే వారు అడిగితేనే తాను సలహాలు ఇస్తానని చెప్పారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని తెలిపారు. మరో సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న అంశంతో తనకు సంబంధం లేదని చెప్పారు. ఆ అంశాన్ని పార్టీ నాయకత్వం చూసుకుంటుందని అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు చెప్పానని తెలిపారు.



# సవతి తల్లి వేధింపు లు

## -పోలీసులను ఆశ్రయించిన బాలుడు

**టీ మీడియా, మార్చి5, వనపర్తి బ్యూరో :** పసి బాలుడి వేదనను పోలీసు హృదయం ప్రేమతో ఆదరించి అక్కున చేర్చుకున్న ఘటన వనపర్తి జిల్లాలో వెలుగులోకి వచ్చింది. సవతి తల్లి పెట్టే బాధలను మనసు నుండి బయటికి రానీయకుండా భరిస్తున్న ఒక బాలుడిని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చేరదీసి అతని భద్రతకు భరోసా కల్పించారు. వివరాలలోకి వెళితే పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన గొల్ల నరసింహ వనితల కుమారుడు (9). వనిత అనారోగ్యంతో రెండేళ్ల కిందట మరణించగా పెద్దల బలవంతంపై నరసింహకు సమీప బంధువైన లక్ష్మిని రెండవ పెళ్ళి చేసుకున్నాడు. పెళ్ళైన కొత్తలో లక్ష్మి బాలున్ని బాగానే చూసుకునేది. కాలం గడిచే కొద్దీ కక్ష సాదింపుకు పాల్పడడం ప్రారంభించింది. చీటికీ మాటికి ఎవరూ లేని సమయంలో శారీరకంగా చిత్ర హింసలకు గుర్తుచేస్తూ నరకం చూపడం మొదలు పెట్టింది. ఏదో ఒక సాకుతో చిన్న విషయానికి చాటు మాటుగా తిట్టడం కొట్టడం అతని సవతి తల్లి శారీరకంగా హింస పెడుతూ అతనికి నిప్పులో కాల్చిన సలాకితో అతని తొడలు కాల్చినది ఆ విషయం ఆ బాలుడు తండ్రికి చెప్పినా ఆమె అరాచకానికి అడ్డుకట్ట వేయలేకపోయాడు. మంగళవారం బాలుడిని అకారణంగా ఆమె చితకబాధగా ఆ విషయాన్ని ఆ అబ్బాయి తన మేనమామ రామచంద్రయ్యకు ఫోన్ ద్వారా తెలిపాడు. రామచంద్రయ్య బాలుని తీసుకొని జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫీస్ కు చేరుకున్నాడు. ఆ అబ్బాయికి సంబంధించిన వృత్తాంతమంతా రామచంద్రయ్య ఎస్పీకి వివరించాడు. దెబ్బలను గుర్తుకు తెచ్చుకుని ఏడుస్తున్న బాలున్ని ఎస్పీ రావుల గిరిధర్ చేరదీసి అల్పాహారాన్ని అందజేసి ఊరడించారు. అనంతరం ఎస్పీ తనతో పాటు నివాసగృహానికి తీసుకెళ్లి భోజనం చేయించి కొద్దిసేపైనా తర్వాత అతని ద్వారా జరిగిన సమాచార మంతా రాబట్టారు. సవతి తల్లి పెడుతున్న బాధలను ,ఆ పసి హృదయం భరించిన తీరును విన్న ఎస్పీ చలించి పోయారు. వెంటనే ఆ అబ్బాయిని జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధికారి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ల ద్వారా బాలుడు ఎదుర్కొన్న మనోవేదనను, చిత్రహింసల వివరాలను సేకరించాలని వారిని కోరారు. వారి నివేదిక ఆధారంగా నిందితురాలిపై పెబ్బేరు పోలీస్టేషన్లో కేసు నమోదు చట్టపరంగా చర్యలు చర్యలు తీసుకున్నారు. బాలుడు భయం విదేవిధంగా చైతన్యం తీసుకువచ్చి జిల్లాలోని ఏదేని పాఠశాలలో చేర్పిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.



# సీసీ రోడ్ల శంకుస్థాపన పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి5,మేడ్చల్ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని బాపు నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 24,50,000 రూ మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దయ్య ,ఆగమయ్య, జెస్సి, ఈశ్వర్, వీరేష్ , మల్లికార్జున్ రావు, బాపు నగర్ కాలనీ అధ్యక్షులు జగదీష్ గౌడ్, డివిజన్ నాయకులు ఎండీ . జాకీర్, రాధాకృష్ణ, ఖయుమ్, ప్రదీప్, రాజు గౌడ్ మహిళ నాయకురాలు ఏ -బ్లాక్ ప్రధాన కార్యదర్శి అశ్విని, డివిజన్ మహిళ అధ్యక్షురాలు సుజాత మరియు జ్యోతి, లత, సంగీత, మమత, హైమావతి రెడ్డి, సంగమ్మ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.




# బ్యాంకు మెట్లు ఎక్కడం ఎన్నాళ్లు

**టీ మీడియా,మార్చి5, ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియ ఒకటోవ అంతస్తు లో బ్యాంకు బ్యాంకు యొక్క మెట్లు ఎక్కడని కి బ్యాంకు కస్టమర్లు వివిధ గ్రామ ల నుంచి బ్యాంకు లోకి ప్రజలు వికలాంగులు వస్తుంటారు వికలాంగుల కు పెన్షన్ తీసుకోవాలంటే తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది వికలాంగులు ఎక్క లేక మినీ ఎటి ఎం దగ్గరికి వెళ్లి నా అక్కడికి వెళ్ళితే. థంబ్ లేదు అని కొంత మంది అంటున్నారు .వికలాంగులు రాలేని పరిస్థితి లో ఉన్నవారికి ఎస్బి ఐ సేవలు అందిచెలా చూడాలనిఅంటున్నారు.

# బీఆర్ఎస్ వల్ల రైతులకు ఇబ్బందులు

## -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**టీ మీడియా, మార్చ్5 ,హైదరాబాద్ :** హరీశ్ రావు ఎందుకు మాట్లాడుతున్నాడో అసలు అర్థం కావడం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తాజాగా ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృష్ణా, గోదావరి జలాల్లో బీఆర్ఎస్ చేసిన పొరపాటు వల్ల రైతులకు ఇబ్బందులు వస్తున్నాయని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. హరీశ్ రావు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సూచించారు. ఖరీఫ్ లో ఉమ్మడి ఏపీ కంటే ఎక్కువ వరి తెలంగాణలో పండిందని తెలిపారు. ఇక రబీలో 56 లక్షల ఎకరాల పైగానే సాగు జరుగుతోంది. తక్కువ నీటిని సమర్థవంతంగా సాగు జరుగుతోంది. తక్కువ నీటిని సమర్థవంతంగా ఉపయోగిస్తున్నాం. ఏపీకి బీఆర్ఎస్ ధారాదత్తంగా నీటిని వదిలిపెట్టింది. మేము అధికారంలోకి వచ్చాక రూల్స్ మార్చాలని ఒత్తిడి తెచ్చామని తెలిపారు. అసలు హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్ నాం చేయాలని చూస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్, జగన్ విందు వినోదాలు చేసుకున్నారని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

# బాధిత లను పరామర్శించిన దుద్ధిల శ్రీనుబాబు



**టీ మీడియా ,మార్చి5, మంథని :**మహా ముత్తారం మండలం మినజీపేట గ్రామానికి చెందిన కోమిడి నరసింహ రెడ్డి ఇంటి వల రోడ్డు యాక్సిడెంట్లో మృతి చెందిన వారి కుటుంబాని పరామర్శించి న దుద్ధిల శ్రీను బాబు మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ప్రగాఢ సంతాపం తెలిపారు వారి కుటుంబానికి మనో ధైర్యం ఉండాలని కుటుంబనికు అండగా ఉంటామని వారి కి ధైర్యం చెప్పారు వారి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

## -ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, మార్చి 5, వనపర్తి బ్యూరో :** వనపర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాలకు సంబంధించిన 11 మంది లబ్ధిదారులకు రెండు లక్షల ముప్పై వేల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, పెద్దమందడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, జానంపేట నాగరాజు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# శిరీష హత్య కేసులో ముగ్గురు అరెస్టు -

## -ఏ-1గా ఆడపడుచుకేసు

## -వివరాలు వెల్లడించిన ఏసీపీ



**టీ మీడియా, మార్చి 5, హైదరాబాద్ :** మలక్‌పేటలో వివాహిత శిరీష హత్య కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్టు ఏసీపీ శ్యాం సుందర్ తెలిపారు. శిరీష భర్త వినయ్ కుమార్, అతని సోదరి సరిత, మరో యువకుడిని అదుపులోకి తీసుకున్నామని అన్నారు. కేసు వివరాలను ఏసీపీ మీడియా సమావేశం నిర్వహించి వెల్లడించారు.

**పరస్పరం ఘర్షణ**

మార్చి ఒకటో తేదీ రాత్రి వినయ్ సోదరి సరిత, శిరీష మధ్య తీవ్ర స్థాయిలో గొడవ జరిగిందని, నర్సుగా పని చేస్తున్న శిరీష పలు చోట్ల ఉద్యోగాలు మానేసిందని శ్యాం సుందర్ తెలిపారు. తరచూ ఉద్యోగాలు ఎందుకు మానేస్తున్నావని, నిలకడ లేదా నీకు అని సరిత గట్టిగా నిలదీసిందని, నీ చరిత్ర మొత్తం నాకు తెలుసు, నీ సంగతి తేలుస్తా అంటూ శిరీష కూడా ఎదురు దాడికి దిగడంతో పరస్పరం ఘర్షణ పడ్డారని, ఆ తరువాత ఎవరి గదిలోకి వారు వెళ్లిపోయారని వివరించారు.

**నిందితురాలిని రక్షించేందుకు వారిద్దరూ సాయం**

గొడవ తరువాత శిరీషకు నిద్ర పట్టడం లేదని సరిత వద్ద ఉండే మత్తు ఇంజెక్షన్ అడిగిందని, అప్పటికే శిరీషపై కక్ష పెంచుకున్న సరిత మత్తు ఇంజెక్షన్ డోసు ఎక్కువగా ఇచ్చిందని అన్నారు. శిరీష మత్తులోకి జారుకున్న తరువాత దిండుతో ముఖంపై అదిమిపెట్టి ఊపిరాడకుండా చేసి చంపేసిందని, మరుసటిరోజు ఉదయం తన భర్త, సోదరుడికి జరిగిన విషయం చెప్పిందని, నిందితురాలిని రక్షించేందుకు వారిద్దరూ అంబులెన్స్‌ను పిలిపించి ఆసుపత్రికి తరలించారని పేర్కొన్నారు. సహజ మరణంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని, తన గురించి భర్తకు చెడుగా చెబుతుందని భయపడిన సరిత శిరీషను హతమార్చినట్టు దర్యాప్తులో తేలిందని ఏసీపీ వివరించారు. సరిత ఏ-1గా కేసు నమోదు చేశామని తెలిపారు.నర్సుగా పనిచేస్తున్న శిరీష పలుచోట్ల ఉద్యోగాలు మానేసింది. తరచూ ఉద్యోగాలు ఎందుకు మానేస్తున్నావని శిరీషను సరిత నిలదీసి తిట్టింది. నీ చరిత్ర అంతా నాకు తెలుసులే అంటూ సరితను శిరీష తిట్టింది. నీ గురించి అన్ని విషయాలు బయటపెడతానని సరితను శిరీష బెదిరించింది. శిరీష అలా అనటంతో సరిత మత్తు ఇంజెక్షన్ ఇచ్చి తర్వాత దిండుతో అదిమిపెట్టి చంపింది."- శ్యాం సుందర్, ఏసీపీహనుమకొండ జిల్లా పరకాలకు చెందిన దంపతులకు ముగ్గురు కుమార్తెలు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే మృతి చెందడంతో చిన్న కూతురు శిరీష (32)ను కరీంనగర్‌కు చెందిన ఓ ప్రొఫెసర్ దత్తత తీసుకున్నారు. 2016లో నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంటకు చెందిన వినయ్‌ను శిరీష ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ వివాహం ఇష్టం లేని ప్రొఫెసర్ కుటుంబం శిరీషను దూరంగా ఉంచారు. దంపతులిద్దరూ మలక్‌పేటలోని జమున టవర్స్‌లో జీవితం మొదలుపెట్టారు. ప్రైవేటు ఉద్యోగం చేసిన వినయ్ ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. శిరీష ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా ఉద్యోగం చేస్తోంది. 2019లో వారికి ఓ పార పాప జన్మించింది.

# ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

## - దామోదర్ రెడ్డి ని సన్మానించిన జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, మార్చి 5, వనపర్తి బ్యూరో :** ఏదుల మండల కేంద్రం లో ప్రభుత్వ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగం చేస్తూ బుధవారం పదవి విరమణ పొందిన దామోదర్ రెడ్డిని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సన్మానించడం జరిగింది. తన సహచర ఉపాధ్యాయ బృందం, బంధుమిత్రులు కూడా దామోదర్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ అన్ని ఉద్యోగాల కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని అన్నారు. నేటి బాలలను అక్షరాసులుగా తీర్చిదిద్ది సమాజంలో వివిధ ఉద్యోగాలలో స్థిరపడటానికి సరైన ఉపాధ్యాయుడే కారణం అవుతారు. కావున విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో దామోదర్ రెడ్డి క్రమశిక్షణతో , స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందిరని అన్నారు.పదవి విరమణ అనేది అనివార్యమని ప్రతి ఒక్కరు పదవి విరమణ పొందవలసి వస్తుందని అన్నారు.దామోదర్ రెడ్డి భావి జీవితం సుఖ శాంతులతో ,ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సహదేవ్ , ఎం ఈ ఓ శ్రీనివాస్ గౌడ్, బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.

# కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం

## రెండో ప్రాధాన్యత ఓట్లతో బీజేపీ గెలుపు



**టీ మీడియా, మార్చ్5 ,కరీంనగర్:**కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో అంజిరెడ్డి గెలుపొందారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో బీజేపీఅభ్యర్థి విజయం సాధించారు. చివరి వరకు హెూరాహెూరీగా కౌంటింగ్ కొనసాగింది. కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి రెండో స్థానంలో ఉండగా.. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మూడో స్థానానికి పరిమితం అయ్యారు. ఒక వైపు కౌంటింగ్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుండగానే కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కేంద్రం నుంచి బయటకు వెళ్లిపోయారు. ఇప్పటికే కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీని కైవసం చేసుకున్న బీజేపీ ఇప్పుడు గ్యాడ్యుయేట్ స్థానాన్ని కూడా తన ఖాతాలో వేసుకుంది. సగం తెలంగాణలో బీజేపీ పట్టు సాధించినట్లయింది. 6 లోక్‌సభ స్థానాలు, 42 అసెంబ్లీ స్థానాలలో బీజేపీ ప్రభావం స్పష్టంగా కనిపించింది. 13 జిల్లాలు, 217 మండలాల్లో బీజేపీ హవా కొనసాగింది. కరీంనగర్ ఎమ్మెల్సీ విజయంలో కిషన్‌రెడ్డి కీలకపాత్ర పోషించారు. రెండు ఎమ్మెల్సీలు గెలుచుకోవడంతో తెలంగాణ బీజేపీలో విజయోత్సాహం కనిపిస్తోంది.

# మల్లన్న వ్యాఖ్యలపై స్పందించిన వీహెచ్, జానారెడ్డి



**టీ మీడియా, మార్చ్5 ,హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. ఆయనను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ కూడా చేశారు. అయినప్పటికీ ఆయన ఏమాత్రం తగ్గలేదు. ఈరోజు కూడా మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి మాట్లాడుతూ%ొ% గాలి మాటలు మాట్లాడితే కుదరదని చెప్పారు. తప్పు చేసిన వాడిని కూడా క్షమించే గుణం తనదని%ొ% తనను తిట్టినా పట్టించుకోనని అన్నారు. ప్రత్యక్ష రాజకీయాలకు తాను దూరంగా ఉన్నానని%ొ% పాలన చేసే వారు అడిగితేనే తాను సలహాలు ఇస్తానని చెప్పారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని తెలిపారు. మరో సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ%ొ% తీన్మార్ మల్లన్న అంశంతో తనకు సంబంధం లేదని చెప్పారు. ఆ అంశాన్ని పార్టీ నాయకత్వం చూసుకుంటుందని అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు చెప్పానని తెలిపారు.



# అధిక వడ్డీతో బురిడీ..

## -బోర్డు తిప్పేసిన వెల్ విజన్ ఇన్‌ఫ్రా కంపెనీ

**టి మీడియా, మార్చి5,హైదరాబాద్:** కూకట్‌పల్లిలో మరో కంపెనీ బోర్డు తిప్పేసింది. వెల్ విజన్ ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ ప్రజలను నిండా ముంచింది. అధిక వడ్డీ ఇప్పిస్తామంటూ ఆశచూపి రూ.14 కోట్లు వసూలు చేసి చాప చుట్టేసింది. పెట్టిన పెట్టుబడికి ప్రతినెలా ఫ్రిడ్జ్, టీవీలు బోనస్‌గా ఇస్తామంటూ ఆశ చూపించి బురిడీ కొట్టించింది. కేవలం వడ్డా మాత్రమే కాకుండా పెట్టిన పెట్టుబడికి బహుమతులు కూడా ఇస్తామని ప్రకటనలు గుప్పించింది. రూ.లక్షకు టీవీ, రూ.2 లక్షలకు వాషింగ్ మిషన్, రూ.3 లక్షలకు ఫ్రిడ్జ్‌లు ఇస్తామంటూ ప్రజలను నమ్మించిన వెల్ విజన్ ఇన్ ఫ్రా నిర్వాహకులు రాత్రికి రాత్రే ఉడాయించారు. అధిక వడ్డీకి, అకర్షణీయమైన బహుమతులకు ఆశపడ్డ ప్రజలు అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టారు. తీరా తాము మోసపోయామని గ్రహించిన తర్వాత, వెంటనే సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు, విచారణ చేపట్టారు సైబరాబాద్ ఈఓడబ్ల్యూ అధికారులు. ఈ కేసులో భాగంగా పోలీసులు వెల్‌విజన్ కంపెనీ చైర్మన్ కందుల శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశారు. అతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మరోవైపు, ఇతర బాధితులు కూడా ముందుకు రావాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. సుమారు 200 మంది బాధితుల దగ్గరి నుంచి రూ.14 కోట్లు వసూలు చేశారు. 35 మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజలు ఇలాంటి మోసాలకు గురి కాకుండా సావధానంగా ఉండాలని, అధిక వడ్డీ పేరుతో మోసాలు చేసే వారి పై విశ్వాసం పెట్టవద్దని పోలీసులు సూచిస్తున్నారు. మొత్తంగా, కూకట్‌పల్లిలో వెల్‌విజన్ కంపెనీ మోసం కేసు ఇప్పుడు అందరిలోనూ చర్చనీయాంశంగా మారింది. ప్రజల డబ్బులను తిరిగి ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నామని పోలీసులు తెలిపారు.



# జిల్లా బంద్ కు పిలుపునిచ్చిన ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్

**టీ మీడియా,మార్చి 5,పెద్దపల్లి :**మార్చి 6,7 తేదీల్లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా బంద్ పాటిస్తున్నట్లు ఫ్లెక్ ప్రింటింగ్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు వొల్లాల ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు.అన్ని వర్గాల ప్రజలు,వ్యాపారులు,సంస్థలు ఈ బంద్ కు సహకరించి,ముద్రణ రంగాన్ని రక్షించేందుకు మద్దతుగా నిలవాలని కోరారు.ఈ నిరసనలో జిల్లా ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ సభ్యులు, ప్రింటింగ్ యూనిట్ యజమానులు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# .శ్రీశైలం మల్లన్నకు భారీగా ఆదాయం



**టీ మీడియా, మార్చ్5 నంద్యాల:** జిల్లా శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో శ్రీశైల మల్లన్న ఆలయానికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం లభించింది. శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల ఉభయ ఆలయాలు, హుండీ లెక్కింపును బుధవారం నిర్వహించారు. చంద్రవతి కళ్యాణ మండపంలో పకడ్బందీగా ఈ లెక్కింపు నిర్వహించగా శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి 5 కోట్ల 69 లక్షల 55 వేల 455 రూపాయల నగదు రాబడిగా లభించిందని దేవస్థానం అధికారులు తెలిపారు..ఈ ఆదాయాన్ని గత 16 రోజులులో శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు నగదును కానుకల రూపంలో భక్తులు సమర్పించినట్లు ఈవో శ్రీనివాసరావు వెల్లడించారు. ఈహుండి లెక్కింపులో నగదుతో పాటు 87 గ్రాముల 500 మిల్లి గ్రాములు బంగారం అలానే వెండి 5 కేజీల 850 గ్రాములు లభించగా.. నగదు బంగారంతో పాటు యుఎస్ఏ డాలర్లు 885, యూఏఈ దిర్హామ్స్ 105, యూకే పౌండ్స్ 80, సింగపూర్ డాలర్లు 2, కెనడా డాలర్లు 5, మొదలైన వివిధ దేశాల విదేశీ కరెన్సీ ఈ హుండీ లెక్కింపులో లభించాయి..పటిష్టమైన నిఘా నేత్రాల మధ్య హుండీ లెక్కింపు జరిగింది. ఈ లెక్కింపులో దేవస్థానం అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

# తీవ్ర వడగాలులు.

## వాతావరణ శాఖ రిపోర్ట్



**టీ మీడియా, మార్చ్5 విజయవాడ:** తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగమంటున్నాడు. ఉదయం నుంచే ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. తీవ్రమైన ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. గురువారం అల్లూరి జిల్లా అడ్డతీగల, దేవిపట్నం, గంగవరం, రంపచోడవరం మండలాలు పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలంలో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

**గురువారం వడగాల్పులు**

శ్రీకాకుళం జిల్లా 11, విజయనగరం 17, పార్వతీపురం మన్యం 9, అల్లూరి 6, కాకినాడ 2, కోనసీమ 5, తూర్పుగోదావరి 16, ఏలూరు 14, కృష్ణా 19,గుంటూరు 12, బాపట్ల15, పల్నాడు చిలకలూరిపేట మండలంలో వడగాల్పులు ప్రభావం చూపనున్నట్లు విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు.

శుక్రవారం 3మండలాల్లో తీవ్రవడగాల్పులు , 94 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. బుధవారం నంద్యాల ఆత్మకూరులో 40.9ళీ%జ%, ప్రకాశం కొనకనమిట్లలో 40ళీ%జ%, వైఎస్సార్ జిల్లా వేంపల్లి, కృష్ణా జిల్లా కంకిపాడు లో 39.9ళీ%జ% అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. ఎండదెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, టవల్, కాటన్ దుస్తులు ఉపయోగించాలి. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని, చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే గుండె జబ్బులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి కూర్మనాథ్ సూచించారు.